ప్రజాశక్తి

గురువారం 1 ఫిబ్రవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

స్థానికేతర నాయకత్వమా ?

◆ ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల సీట్లపై అంతటా ఇదే చర్చ

◆ గుర్రుగా ఉన్న విశాఖ లోకల్ లీడర్స్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలోని పలు జిల్లాలతో పోలిస్తే విశాఖపట్నానికి చాలా అంశాల్లో కొన్ని ప్రత్యేకతలున్నాయి. రాజకీయ నాయకత్వంలోనూ ఇదే ప్రస్ఫుటమవుతోంది. స్థానిక రాజకీయాల్లో స్థానికేతరుల పెత్తనం ఇక్కడ సాగుతూ వస్తోంది. ఈ కారణంగా కొన్ని దశాబ్దాలుగా వివిధ తరగతులకు చెందిన ప్రధాన పార్టీల స్థానిక నేతలు వారిని అనుసరించే వారిగా మారిపోయారు మినహా స్థానికుడు ఇంతవరకూ పార్లమెంట్ సభ్యునిగా విశాఖపట్నం నుంచి ఎన్నికయ్యింది లేదంటే ఆశ్చర్యం కలుగక మానదు. విశాఖపట్నంకుగల ప్రత్యేకత ఇక్కడ ప్రభుత్వ రంగ పరిశ్రమలే. వీటిలో స్టీల్‌ప్లాంట్, వైజాగ్ పోర్టు ముఖ్యమైనవి. ఈ రెండూ భారీ వ్యాపార కేంద్రాలనే చెప్పొచ్చు. ఉక్కు ఉత్పత్తితో అనేక మంది బయట నుంచి వచ్చిన వ్యక్తులు స్టీల్ ఉత్పత్తుల ట్రేడర్లుగా ఈ కాలంలో అభివృద్ధి చెందడం ఒకటైతే, వైజాగ్ పోర్టు సరుకు రవాణా ఎగుమతి, దిగుమతుల్లో ఇక్కడకు వచ్చిన కొద్దిమంది వ్యాపారుల జోక్యం పెరిగి కుబేరులై వీరే రాజకీయాలను నియంత్రించగలగడం మరో అంశం. ఈ రెండూ ఇక్కడ గమనించదగ్గ విషయాలే. వ్యాపారాల ద్వారా చేజిక్కించుకున్న సొమ్మును రాజకీయాల్లో పెట్టుబడి పెట్టి విశాఖ రాజకీయాలను వీరంతా శాసిస్తూ వస్తున్నారు. ఇసుక, మద్యం, మైనింగ్ ఇలా పలు వ్యాపారాలను వీరు సొంతం చేసుకోవడంతో వీరి వెనక స్థానిక నాయకులు కొంతమంది చేరి ఆర్థిక ప్రయోజనం ఎంతోకొంత మేర పొందగలిగారు. క్రమంగా బయట నుంచి వచ్చిన వారి పెత్తనం స్థానిక రాజకీయాలపై పెరిగిపోవడంతో స్థానికుల్లోనూ ఆవేదన రగులుకొంటోంది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నం పార్లమెంట్ మెంబరుగా 2024 ఎన్నికల్లో వైసిపి నుంచి అధికార పార్టీ తరపున బొత్స ఝాన్సీలక్ష్మి పేరును దాదాపు అధిష్టానం ఖరారు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి అయిన ఝాన్సీ గతంలో విజయనగరం ఎంపీగాను, జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గానూ పనిచేశారు. గాజువాక ప్రాంతం వీరి కుటుంబీకులదన్న కారణంతో తాజా రాజకీయాల్లో ఆమెను విశాఖ ఎంపీగా బరిలోకి దించారు. ఇక్కడి సిట్టింగ్ ఎంపీ ఎంవివి.సత్యనారాయణకు తూర్పు అసెంబ్లీని వైసిపి కేటాయించింది. ఇక్కడ ఇదివరకటి నుంచే స్థానికేతరుడైన వెలగపూడి రామకృష్ణబాబు టిడిపి నుంచి మూడు దఫాలుగా గెలుపొందిన నాన్‌లోకల్ 'సిట్టింగ్'గా ఉన్నారు.

స్థానికేతర రాజకీయాలకు ఆద్యులు వారేనా?

1980వ దశకంలో స్థానికేతర నాయకత్వం ఇక్కడ తిష్టవేసి రాజకీయ పదవులకు ఎగబడడం తెలిసిందే. ప్రస్తుతం విశాఖలోని ప్రధాన రాజకీయ పార్టీల్లోగల స్థానిక రాజకీయాల్లో స్థానికేతర నాయకత్వంపై పలువురు స్థానికులు గుర్రుగా ఉన్నారన్నది వాస్తవం. తొలినాళ్లలో విశాఖపట్నం మిగతా 2లో..

విద్యుత్ భారాలను రద్దు చేయండి

◆ స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

◆ ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి

పేదలపై మోపిన వివిధ రకాల విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. డిస్కములు ప్రతిపాదించిన ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై చేపట్టిన ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ మూడో రోజైన బుధవారమూ కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనకాపల్లి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్ ద్వారా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో లోకనాథం పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విద్యుత్‌ను చౌకగా నిరంతరం అందిస్తామంటూ మూడు దశాబ్దాల క్రితం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపుతూ రాయితీలకు కోతపెడుతున్న ప్రభుత్వం అదానీ, షిరిడీ సాయి వంటి కార్పొరేట్ కంపెనీలకు సబ్సిడీలు ఇస్తోందని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా వ్యవసాయ పంపు సెట్లకు, గృహ వినియోగదారులకు మీటర్లు ఎలా బిగిస్తారని ప్రశ్నించారు. ఈ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా దోచుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్ర విద్యుత్ రంగాన్ని అదానీపరం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పాలకులకు బినామీ సంస్థగా షిరిడీ సాయి కంపెనీ విద్యుత్ రంగంపై పెత్తనం చేస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తోందన్నారు. పిపిఎలపై సమీక్ష చేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు మరలా కొత్త పిపిఎలను చేసుకోవడం సరికాదన్నారు. విద్యుత్ అమ్మకం, కొనుగోలు విషయమై మాట్లాడుతూ 'మూడు డిస్కాములుకు వచ్చే ఆర్థిక సంవత్సరానికి 83117 మిలియన్ యూనిట్లు అవసరం. అందుబాటులో వున్నది 88507 మిలియన్ యూనిట్లు, మిగతా 2లో..

టెస్టు మ్యాచ్‌కు అంతా సిద్ధం

▶ వార్త 3లో..

ఆర్థిక బకాయిలపై యుటిఎఫ్ నిరసన

▶ వార్త 2లో..

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

▶ వార్త 2లో..

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

మిలాన్‌కు తీరాన్ని సిద్ధం చేయండి

జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో మిలాన్-2024 నిర్వహిస్తున్న సందర్భంగా తీర ప్రాంతాన్ని సుందరీకరించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మిలాన్ 2024 కార్యక్రమాలు ఈ నెల 19 నుంచి 27 వరకూ ఆర్‌కె.బీచ్‌లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా జరుగనున్నందున ఆ ప్రాంతాన్ని నేవల్ అధికారులు కెప్టెన్ దివాకర్, నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆఫీసర్ ఇన్‌ఛార్జి మనోజ్ కుమార్‌లతో కలిసి మిగతా 2లో..

తహశీల్దార్లకు స్థానచలనం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని పలువురి తహశీల్దార్లకు స్థానచలనం కలిగింది. రాబోయే ఎన్నికల రీత్యా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడేళ్లు పూర్తయిన ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన తహశీల్దార్లను జోన్-1 పరిధిలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు కేటాయిస్తూ సిసిఎల్ఎ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది జూన్ 30లోపు ఉద్యోగ విరమణ చేయనున్న తహశీల్దార్లను బదిలీ నుంచి మినహాయించింది. బదిలీ అయిన వారిలో కలెక్టరేట్‌లోని ఎఒ ఎ.శ్రీనివాసరావు, పి.లక్ష్మీదేవి, ఆర్.నర్సింహమూర్తి, అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయంలోని డిఎఒ సిహెచ్.చంద్రశేఖరరావు, పి.శ్రీనివాసరావు (బుచ్చయ్యపేట), ఎల్.తిరుమలబాబు (చోడవరం), ఎం.లక్ష్మి (దేవరాపల్లి), ఎస్.రాణి అమ్మాజీ (యలమంచిలి), జె.రమేష్‌బాబు (కె.కోటపాడు), జి.సత్యనారాయణ (కశింకోట), పి.కనకారావు (పరవాడ), పి.భాగ్యవతి (రాంబిల్లి), జె.సూర్యనారాయణ (నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ), బివి.రాణి (చీడికాడ), మిగతా 2లో..

జెసిగా మయూర్ అశోక్, జివిఎంసి అదనపు కమిషనర్‌గా విశ్వనాథన్

బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న మయూర్ అశోక్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కె.మయూర్ అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జెసిగా పనిచేసిన ఆయన విశాఖ జిల్లాకు బదిలీపై వచ్చారు. తొలుత విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం జెసి తన ఛాంబర్‌కు చేరుకొని ఉదయం 11.49 గంటలకు ఫైల్‌పై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఎఒ ఈశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్, జిల్లా రిజిస్ట్రార్ సృజన, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, ఇతర అధికారులు జెసిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మయూర్ అశోక్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యమవుతానని అన్నారు. రెవెన్యూ అంశాలతో పాటు భూముల క్రమబద్ధీకరణ, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు, మౌలిక వసతుల కల్పన తదితర విషయాల్లో పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అంశాలపై ప్రధానంగా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

స్థానికేతర నాయకత్వమా ?

ఎంపీ స్థానానికి పోటీచేసి గెలుపొందిన వారిలో టి.సుబ్బరామిరెడ్డి, ఎంవివిఎస్.మూర్తి ఉన్నారు. ఆ తర్వాత వరుసలో కంభంపాటి హరిబాబు, దగ్గుబాటి పురంధరేశ్వరి, తాజాగా ఎంవివి.సత్యనారాయణ ఉన్నారు. వీరంతా స్థానికేతరులే. ఏళ్లతరబడి విశాఖతో వీరికిగల అనుబంధం రీత్యా ప్రజల్లో ఏదో ఒక స్థాయిలో ఏదో ఒక విధమైన అంగీకారంతో వీరు పార్లమెంట్ సభ్యులుగా గెలుపొంది రాజకీయాలు చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. పార్లమెంట్ స్థానాలేగాకుండా భీమిలి, ఉత్తరం అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపొందిన మాజీ మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు సైతం స్థానికేతరులే.

ప్రస్తుతం విశాఖతో ఎలాంటి సంబంధమూ లేకపోయినా రాజ్యసభ సభ్యుడినంటూ బిజెపి నాయకుడు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు జివిఎల్.నరసింహారావు విశాఖపై ఆధిపత్యానికి చేయలేని ప్రయత్నం అంటూ ఏదీ లేదు. రిపబ్లిక్ డేను సైతం తన సొంత రాజకీయ అజెండా కోసం వాడుకుని సంబరాలు జరిపిన వ్యక్తిగా విశాఖ ప్రజల్లో జివిఎల్ నిలుస్తారు. విశాఖ ఎంపీగా 2024లో బిజెపి నుంచి తానే పోటీచేస్తానంటూ ఆయన ప్రచారం సాగిస్తున్నారు. స్థానిక రాజకీయాలపై 2024 నాటికి స్థానికేతరుల పెత్తనం మరీ పెరిగిపోవడంతో ఎక్కడికక్కడ అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా టిడిపి, వైసిపి, జనసేన నేతల్లో ఆవేదన పెరిగి తమకే సీట్లు కేటాయించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఆయా పార్టీల అధిష్టానాలు ఎలా స్పందిస్తాయో చూడాల్సిందే.

విద్యుత్ భారాలను రద్దు చేయండి

మిగులు 5389 మిలియన్ యూనిట్లు. మిగులు వుండగా 421 మిలియన్ యూనిట్లు స్వల్పకాలిక కొనుగోళ్లు ఎందుకు చేయాలి. మన మిగులు విద్యుత్ ఫిక్స్‌డ్ ఛార్జీల పేరున తక్కువ ధరకు అమ్ముతున్నారు. ప్రైవేట్ సంస్థల నుండి ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీనిలో మతలబు ఏమిటి? వినియోగదారులకు భారం పడని రీతిలో విద్యుత్ అమ్మకం, కొనుగోళ్ళకు డిస్కాములకు పరిమితులు విధించాలి. ఇందుకు పారదర్శక విధానముండేలా ఇఆర్‌సి సిఫార్సు చేయాలి' అని లోకనాథం అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించవద్దని కోరారు.

మిలాన్‌కు తీరాన్ని సిద్ధం చేయండి

పరిశీలించడంతోపాటు మిలాన్ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దాదాపు 50 దేశాలు మిలాన్ కార్యక్రమాల్లో పాల్గొననున్నందున వారికి నగర సుందరీకరణతో ఆహ్లాదం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్‌కె.బీచ్ రోడ్డులో అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మతులు, గోడలకు పెయింటింగ్ పనులు చేపట్టాలని, ఎలక్ట్రికల్ స్తంభాలకు తుప్పును తొలగించి ఆకర్షణీయమైన పెయింటింగ్ వేయించాలని అన్నారు. పనిచేయని సిసి కెమెరాల మరమ్మతులు చేపట్టాలన్నారు.

తన పర్యటనలో భాగంగా కమిషనర్ గ్రీన్ పార్క్ నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ, ఫుట్‌పాత్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట ప్రధాన ఇంజినీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజినీర్ సత్యనారాయణ రాజు, కెవిఎన్.రవి, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు సంతోషి, రత్నాకర్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వినయ్ కుమార్, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, డిఇలు పాల్గొన్నారు.

తహాశీల్దార్లకు స్థానచలనం

వైఎస్‌వివి.ప్రసాదరావు (గొలుగొండ), కె.జానకమ్మ (కోటవురట్ల), ఎంవివి.ప్రసాద్ (మాకవరపాలెం), ఎస్‌వి.అంబేద్కర్ (నక్కపల్లి), ఎస్ఎస్‌విఎస్.నాయుడు (నాతవరం), బి.రవికుమార్ (నర్సీపట్నం), కె.జైప్రకాష్ (పాయకరావుపేట), ఎస్ఎ.మహేశ్వరరావు (రావికమతం), వరహాలు కైసర్ల (రోలుగుంట), కె.విజయకుమార్ (ఎస్.రాయవరం), పివి.రత్నం (వి.మాడుగుల) వున్నారు. కలెక్టరేట్‌లో మెజిస్టీరియల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎంఎ.శ్రీనివాసరావు, అనకాపల్లి తహాశీల్దార్ పివిఎల్‌ఎన్.గంగాధరరావుకు ఉద్యోగ విరమణరీత్యా మినహాయింపు లభించింది. అనకాపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లనున్న వారి స్థానాలను భర్తీ చేసేందుకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని పలు మండలాల్లో పనిచేస్తున్న తహాశీల్దార్లను కేటాయించింది. ఈ జిల్లాకు కేటాయించిన తహాశీల్దార్లకు కలెక్టర్ పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

బాధ్యతల స్వీకరణ

దృష్టిసారిస్తానని పేర్కొన్నారు.

జివిఎంసిలో..

ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై జివిఎంసికి అదనపు కమిషనర్‌గా విచ్చేసిన కెఎస్.విశ్వనాథన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మరో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం అదనపు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

సమావేశమైన కార్మిక, రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక, కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగిస్తోందన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందన్నారు. అందుకు అడ్డంకిగా వున్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తోందని తెలిపారు. మోడీ పాలనలో అంబానీ, అదానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులపాలై పదేళ్లలో సుమారు ఒక లక్షా 50 వేల మంది బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత 26 శాతం ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. 2014 విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై ఇంటింటికీ, ఫ్యాక్టరీల వద్దకూ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయాలని, గ్రూప్ మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌లు నిర్వహించనున్నామన్నారు. బంద్ జయప్రదం కోసం బైకు యాత్రలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 16న సరస్వతి పార్కు నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు.

సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.మల్లన్న, సిఎఫ్‌టియుఐ జాతీయ నాయకులు ఎన్.కనకారావు, ఎపిఎఫ్‌టియు నాయకులు కె.దేవా, ఎఐసిసిటియు నాయకులు ఎం.రామచంద్రరాజు, టిఎన్‌టియుసి నాయకులు పి.పైడిరాజు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు గండి నాయినబాబు, విశాఖ జిల్లా మోటారు ట్రాన్స్‌పోర్టు యూనియన్ జిల్లా కార్యదర్శి జి.అప్పలరాజు, విశాఖపట్నం పోర్టు, డాక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఈశ్వరరావు, ఇంటిపనివారల సంఘం నాయకులు కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలపై యుటిఎఫ్ నిరసన

నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, ఎపిజిఎల్ఐ సరెండర్ లీవులు, డిఎ ఎరియర్లు, 11వ పిఆర్‌సి బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, 30 శాతం ఐఆర్‌ను ప్రకటించి అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బుధవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు సంవత్సరాల తర్వాత ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటిస్తూనే స్టైఫండ్ అప్రెంటిస్ విధానాన్ని తిరిగి తీసుకురావడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోరాడి రద్దు చేయించుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమల్లోకి తీసుకురావడం అన్యాయమన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి ఈ విధమైన చర్యలు తీసుకోవడం సరికాదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు రిజ్వాన్, తాటికొండ జగన్, జివిఎంసి మహిళా విభాగం నాయకులు శోభ. శాంతి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యలు పట్టవా ?

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్ 35వ వార్డు ఆయిల్ మిల్లు సందులో ధ్వంసమైన రోడ్లను తక్షణం అభివృద్ధి చేయాలని సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయిల్ మిల్లు సందు ద్రోణంరాజు కాలనీ ప్రాంతాలలో పెద్ద, పెద్ద హోల్ సేల్ వ్యాపార సంస్థలు ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLI

I.A.75/2023 in O.S.74/2023

Between:
Sri Pericherla Kasiviswanadha Raju & another ...Petitioners/plaintiffs
And:
Dakarapu Demudamma & 6 others ...Respondents/defendants

To
Respondents/Defendants Nos.4 to 6:
4. Pusapati Sitaramaraju, S/o. Pusapati Bheemaraju, aged about 56 years, residing at Quarter No.307/F, Sector-5, Ukkunagaram, Visakhapatnam - 32.
5. Gutti Mallikharjuna Rao, S/o. Gutti Koti Nagulu, aged about 53 years, residing at Door No.62-3-71, Ganesh Mandir Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.
6. Ramineni Venkata Suresh, S/o. late Ramineni Venkata Koteswara Rao, aged about 41 years, residing at Door No.62-4-43/2, Ramalayam Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **14-02-2024**, on that day you should personally or through Advocate attende before the above said Hon'ble Court at 10.30 A.M. failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC), T.V.S.K. Kanaka Raju, M.A.S. Prabha Advocates,
Visakhapatnam. **Ph : 0891-2755164**

IN THE HONOURABLE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLI

O.S.74/2023

Between:
Sri Pericherla Kasiviswanadha Raju & another ...Plaintiffs
And:
Dakarapu Demudamma & 6 others ...Defendants

To
Defendants Nos.4 to 6:
4. Pusapati Sitaramaraju, S/o. Pusapati Bheemaraju, aged about 56 years, residing at Quarter No.307/F, Sector-5, Ukkunagaram, Visakhapatnam - 32.
5. Gutti Mallikharjuna Rao, S/o. Gutti Koti Nagulu, aged about 53 years, residing at Door No.62-3-71, Ganesh Mandir Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.
6. Ramineni Venkata Suresh, S/o. late Ramineni Venkata Koteswara Rao, aged about 41 years, residing at Door No.62-4-43/2, Ramalayam Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.

Please take notice that the above named Plaintiff filed the above suit against you and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **14-02-2024**, on that day you should personally or through Advocate attende before the above said Hon'ble Court at 10.30 A.M. failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC), T.V.S.K. Kanaka Raju, M.A.S. Prabha Advocates,
Visakhapatnam. **Ph : 0891-2755164**

IN THE HONOURABLE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLI

I.A.74/2023 in O.S.74/2023

Between:
Sri Pericherla Kasiviswanadha Raju & another ...Petitioners/plaintiffs
And:
Dakarapu Demudamma & 6 others ...Respondents/defendants

To
Respondents/Defendants Nos.4 to 6:
4. Pusapati Sitaramaraju, S/o. Pusapati Bheemaraju, aged about 56 years, residing at Quarter No.307/F, Sector-5, Ukkunagaram, Visakhapatnam - 32.
5. Gutti Mallikharjuna Rao, S/o. Gutti Koti Nagulu, aged about 53 years, residing at Door No.62-3-71, Ganesh Mandir Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.
6. Ramineni Venkata Suresh, S/o. late Ramineni Venkata Koteswara Rao, aged about 41 years, residing at Door No.62-4-43/2, Ramalayam Street, Sriharipuram, Gajuwaka, Visakhapatnam - 11.

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **14-02-2024**, on that day you should personally or through Advocate attende before the above said Hon'ble Court at 10.30 A.M. failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC), T.V.S.K. Kanaka Raju, M.A.S. Prabha Advocates,
Visakhapatnam. **Ph : 0891-2755164**

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
E.A. 319/22 in **E.P. 58/2018** in **O.S. 144/2012**

Between:
గాది రాజేష్ *-డి. హెచ్. ఆర్./వాది*
మరియు
ముద్దు వరహాలమ్మ (died) and ఇతరులు *-జె.డి.ఆర్స్/ ప్రతివాదులు*

టు:
జె.డి.ఆర్స్/ప్రతివాదులు:
1. ముద్దు వరహాలమ్మ (died)
2. ముద్దు సాయిబాబా, S/o. లేటు శ్రీరాములు, డోర్ నెం. 38-21, వెంకునాయుడు పేట, నర్సీపట్నం మండలం, విశాఖ జిల్లా -(JDR2)
3. ముద్దు వెంకటేశ్వరరావు, తండ్రి: లేటు శ్రీరాములు, డోర్ నెం. 24-199, చెలకంపట్టు, ఎలమంచిలి (V) & మండలం, విశాఖ జిల్లా. -(JDR3)
4. ముద్దు నాగేశ్వరరావు, తండ్రి: శ్రీరాములు, R/o. 5th టౌన్ పోలీసు స్టేషన్, ఓల్డు ఐ.టి.ఐ., సూర్య నగర్-3, కంచరపాలెం, విశాఖపట్నం మరియు జిల్లా. -(JDR4)
5. ముక్కా శ్రీదేవి, భర్త: వెంకటరమణ, R/o. నియర్ రోసరీ కాన్వెంట్, వెంకోజిపాలెం, విశాఖపట్నం మరియు జిల్లా. -(JDR5)

పై నెంబరు ఇ.పి./ దావా నందు 1st JDr/ ప్రతివాది చనిపోయినందున ఆమె యొక్క వారసులు Respondents/ JDRs 2, 3, 4, 5 అయినందున పై నెంబరు కేసులో జేర్పించమని EA 319/2022 Petition ను DHr దాఖలు చేసుకొనగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం R2, R3, R4, R5 లు అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ది. 02-02-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది. 02-02-2024వ సం॥రం తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పై నెంబరు ఇ.ఎలో మీకు పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా: 02-02-2024

సిహెచ్.శ్రీనివాస్‌కుమార్
ఎన్.కృష్ణవేణి, అడ్వకేట్స్, పిఠాపురం
సెల్: 97592 69999

టెస్టు మ్యాచ్‌కు అంతా సిద్ధం

ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-పిఎం.పాలెం : భారత్ -ఇంగ్లాండ్ రెండో టెస్టు మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న టెస్టు మ్యాచ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో 15 వేలు, ఆఫ్‌లైన్‌లో 5 వేల వరకు టికెట్లు విక్రయించినట్లు వెల్లడించారు.

విద్యార్థులు, క్లబ్ క్రీడాకారులకు ఉచితం

ఈ మ్యాచ్‌కు రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10,000 మంది విద్యార్థులకు ఉచితంగా మ్యాచ్ చూసే అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులు యూనిఫాం, ఐడీ కార్డులతో రావాలని చెప్పారు. విద్యార్థులను గేట్ నంబర్ 14 నుంచి 'కె' స్టాండ్‌లోకి అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు టీచర్లు లేదా ఇన్‌ఛార్జిలు వస్తే వారు తమ ఐడీ కార్డులను చూపిస్తే స్టేడియంలోకి అనుమతిస్తారన్నారు. రోజుకు 2,850 మంది చొప్పున క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు 5 రోజులకు కలిపి 14,250 మందికి ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు.

ప్రేక్షకులకు తాగునీరు ఉచితంగా అందిస్తామని, కొనుగోలు చేసేందుకు ప్యాకింగ్ వాటర్ బాటిళ్లు అందుబాటులో ఉంటాయనీ పేర్కొన్నారు. స్టేడియంలో రకరకాల ఫుడ్‌స్టాల్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్టేడియంలోనికి బయటి నుంచి నీళ్ల బాటిళ్లతో సహా ఎలాంటి తినుబండారాలను ప్రేక్షకులు తమ వెంట తీసుకురావద్దని చెప్పారు. కెమెరాలు, బ్యానర్లు, జెండా కర్రలు, స్కూలు బ్యాగులు, లాప్‌టాప్స్, అగ్గిపెట్టెలు, బైనాక్యులర్స్, బ్యాటరీలు, సిగరెట్లు, లైటర్లు, హెల్మెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు.

మ్యాచ్ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుంది. ప్రేక్షకులను ఉదయం 8 గంటల నుంచి స్టేడియంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. స్టేడియంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే బయటకు వెళ్లి తిరిగి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఇన్‌సైడర్ ఇన్ వెబ్‌సైట్‌లోనూ, పేటీఎం యాప్‌లో టికెట్లు లభిస్తాయ తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ - వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో, ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లను కొనుగోలు చేయొచ్చని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టికెట్లు విక్రయించేలా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు.

ప్రాక్టీసుతో క్రికెటర్ల సందడి

పీఎంపాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం బుధవారం భారత్, ఇంగ్లాండ్ ఆటగాళ్లతో సందడి నెలకొంది. ఏసీఏ- వీడీసీఏ 'బి' గ్రౌండ్‌లో టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సిరాజ్, శుభ్‌మన్, కెఎస్ భరత్ తదితర ఆటగాళ్లు ప్రాక్టీసు చేశారు. ఇంగ్లాండ్ క్రికెటర్లు కూడా ప్రాక్టీసు చేశారు.

ప్రాక్టీసు చేస్తున్న భారత ఆటగాళ్లు

ఎంఇఒ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న 'మిడ్డే' కార్మికులు

'మిడ్డే' కార్మికుల ధర్నా

ప్రజాశక్తి -పద్మనాభం : మెనూ ఛార్జీలు పెంచాలని కోరుతూ పద్మనాభం మండల కాంప్లెక్స్‌లోని ఎంఇఒ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఒ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మంగశ్రీ, సిఐటియు నాయకులు నర్సింగరావు, మండల నాయకులు కె.రమణమ్మ, పి.అప్పలనరసమ్మ, రవణమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- భీమునిపట్నం : మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జివిఎంసి ఒకటో వార్డు పరిధిలో ఉన్న డ్వాక్రా గ్రూపు సభ్యులకు 4వ విడత మంజూరైన ఆసరా రుణ మాఫీ రూ.9,96,23,116 చెక్కును మహిళలకు ఆయన అందజేశారు. చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, ఉప్పాడ నాగేశ్వర రావు, జివి.రమణ, జగుపిల్ల ప్రసాద్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అనంతరం రూ.30 లక్షలతో సామాజిక భవన నిర్మాణం, ఇతర పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.24 కోట్లు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం దేవస్థానం ఈవో సింగాల శ్రీనివాస్‌మూర్తి పర్యవేక్షణలో తెరిచి లెక్కించారు. నగదు రూ.2,24,90,276, బంగారం 143 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, వెండి 14 కేజీల 5 మిల్లీగ్రాములు, వివిధ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు లభించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

కైలాసనగర్‌లో బాబు ష్యూరిటీ...

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు టిడిపి అధ్యక్షుడు ముగడ రాజారావు ఆధ్వర్యాన కైలాసనగర్, శ్రీహరినగర్ ప్రాంతాల్లో బుధవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని టిడిపి రూపొందించిన మినీ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పేపర్ నాయుడు, ఒమ్మి అప్పలరాజు, సరిపల్లి రాము, విక్రమ్, కృష్ణంరాజు, మూది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : స్థానిక శివశక్తి నగర్ 11 కెవి ఫీడర్‌పై శుక్రవారం మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు డిఇ పి.శ్రీనివాసరావు తెలిపారు. శివశక్తినగర్ రోడ్, అయ్యప్పనగర్, వైఎస్ఆర్ కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని, వినియెగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- పద్మనాభం : రేవిడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి బుధవారం జిల్లా పరిషత్ వైఎస్ ఛైర్మన్ ఎస్.గిరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వశిక్ష అభియాన్ నిధులు రూ.10.80 లక్షలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ప్రయోగాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కె.లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, వైసిపి నాయకులు కోన రమణ, మరగడ అప్పారావు, ఎంపిటిసి ఎస్.సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం పేకేరు ఎంపిపి పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఆవుల మరడయ్యను గ్రామస్తులు సన్మానించారు. మరిడయ్య సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గంగరాజు, శిర్లపాలెం, పేకేరు సర్పంచ్ నాయుడుబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

జనసేన పాదయాత్ర

ప్రజాశక్తి -తగరపువలస : జనసేన భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్ ఆధ్వర్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం జివిఎంసి ఒకటో వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి ప్రభుత్వం ఏర్పాటుకు మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్న మైందని ప్రజలకు పిలుపునిచ్చారు. జనసేన నాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బివి.కృష్ణయ్య, శేఖర శ్రీనుబాబు, నాగోతి నరసింహనాయుడు, అక్కరమాని దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ సభ్యులు హరినాథ్, ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి, మెంబర్స్ రాంసింగ్ రాజగోపాల్‌రెడ్డి, ఇపిడిసిఎల్ డైరెక్టర్ సూర్యప్రతాప్, ఇండియన్ క్రికెట్ టీం ప్లేయర్ కులదీప్ యాదవ్ తదితరులు స్వామిని దర్శించిన వారిలో ఉన్నారు. వీరికి ఆలయ ఈవో సింగాల శ్రీనివాస్‌మూర్తి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఆలయ ఈవో సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

నిరంతర సాధనతోనే లక్ష్యానికి చేరువ : డిఇఒ

ప్రజాశక్తి- తగరపువలస : నిరంతర సాధనతోనే లక్ష్యాన్ని సాధించవచ్చని డిఇఒ ఎల్.చంద్రకళ అన్నారు. చిట్టివలస జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్ఎంఎంఎస్ విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో డిఇఒ మాట్లాడుతూ, చదువుకునేందుకు మన ముందున్న అనేక అవకాశాలను వినియోగించుకుని ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తూ కాదని, మంచి ఆలోచనలను పుణికిపుచ్చుకున్న వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలదొక్కుకుంటారని స్పష్టం చేశారు. చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న రోజు వారీ పురోగతిని, పరిణామాలను ఆకళింపు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ, ఎం.శివరాణి, హెచ్ఎం పొట్నూరు మురళీమోహన్ రావు, ప్రభుత్వ డైట్ అధ్యాపకులు జి.రవి, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంటాన మోహనరావు, అధ్యక్షులు దత్తి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, సభ్యులు రమణ, ఎల్ఎ.శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ జివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఛాయా గౌతమికి సన్మానం

సర్పంచ్ చాయా గౌతమిని సన్మానిస్తున్న ఎంపిపి డివిఎస్ఎస్ఎన్ రాజు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని టి.నగరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్నూరు చాయా గౌతమిని గురువారం గ్రామంలో స్థానికులు ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలకు హాజరై ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్న నేపథ్యంలో ఆమెను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి వెంకట శివసూర్యనారాయణ రాజు, ఎంపిటిసి సభ్యులు పల్లా నీలిమ, చెల్లూరి నగేష్‌బాబు, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను, వైసిపి నాయకులు పి.చంద్రశేఖర్, పి.సన్యాసిరావు, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేశారు.

ఎంపిడిఒకు సన్మానం

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం ఎంపిడిఒ అడపా లవరాజు విజయనగరం జిల్లాకు బదిలీ కావడంతో మండలంలోని పలువులు నాయకులు బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అనేక సవాళ్లను ఎదుర్కొని మండలంలో పనులను విజయవంతంగా లవరాజు పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపిపి శారదాప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, వైస్ ఎంపిపిలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, మణిశంకర్ నాయుడు, పాండురంగ అప్పారావు, రౌతు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ లవరాజును సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి తదితరులు

పాఠశాలకు డస్ట్‌బిన్‌లను అందించిన గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు

ఇంధనాల పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-ఉక్కునగరం : వ్యర్థ పదార్థాల నిర్వహణ, విభజన, ఎల్‌పిజి, ఇతర ఇంధనాల పరిరక్షణ, సాంకేతికతలపై నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఎకో క్లబ్ ఆధ్వర్యాన హెచ్‌పిసిఎల్ సౌజన్యంతో బుధవారం కణితి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అంశాలంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌పిజి రీజనల్ మేనేజర్ ఎ.సుందరవదన్ విద్యార్థులతో పలు అంశాలపై ముచ్చటించారు. అనంతరం తడి, పొడి చెత్తను వేరు చేయడానికి 50 డస్ట్‌బిన్‌లను పాఠశాలకు హెచ్‌పిసిఎల్ నిర్వహణలోని శ్రీవిజయ దుర్గా గ్యాస్ ఏజెన్సీ అందించింది. పాఠశాలలో పరిశుభ్రత చేపట్టారు. హెచ్‌పిసిఎల్ యాజమాన్యం ఆధ్వర్యాన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ టి.షర్మిల, శ్రీ విజయ దుర్గా గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'భూ హక్కు చట్టం ప్రజా వ్యతిరేక చర్య'

ప్రజాశక్తి -గాజువాక : భూ హక్కు చట్టం ప్రజా వ్యతిరేక చర్య అని, ప్రజలంతా ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గాజువాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన కోర్టు కాంప్లెక్స్ ముందు న్యాయవాదులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని పల్లా శ్రీనివాసరావు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపి భూ హక్కు చట్టం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ చట్టం ప్రజల ఆస్తులను హరించేదిగా ఉందన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఈ దీక్షలకు టిడిపి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ కార్యదర్శి బివిఎం.కృష్ణ, న్యాయవాదులు వెన్నెల ఈశ్వరరావు, ఎవి.లెనిన్, ఎం.నరేంద్ర, సుధాకర్, జి.చిరంజీవి, బి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

డాక్టర్ మోహన్‌కుమార్ వర్ధంతి

ప్రజాశక్తి -ములగాడ : డాక్టర్ కెవిఎస్.మోహన్‌కుమార్ మూడో వర్ధంతిని మల్కాపురంలోని ఆంధ్రా మోటార్ ట్యాంకర్ల వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం ఆధ్వర్యాన మోహన్‌కుమార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, మోహన్‌కుమార్ వృత్తిరీత్యా వైద్యులైనప్పటికీ ఐఎన్‌టియుసి ద్వారా పేద, బడుగు బలహీన వర్గాలకు సేవలందించారని కొనియాడారు. అసంఘటిత కార్మికులకు ఎనలేని సేవ చేశారన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఎంతోమంది నాయకులను తయారుచేశారని గుర్తుచేశారు. భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నితిన్ కుమార్, కె.ఈశ్వరరావు, రామమూర్తి, పారిపూడి రవి, ఎ.అప్పన్న, గుండేసి ప్రభాకర్‌రెడ్డి, వై.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి కాంగ్రెస్ టికెట్‌కు వినతి

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు కేటాయించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేగి దివాకర్ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో తనకున్న అనుభవాలను వివరించారు. సమస్యలను కూడా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

ఎపి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దేవానంద్

ప్రజాశక్తి-లీగల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబరుగా విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్లపాటి దేవానంద్ ఎన్నికయ్యారు. దేవానంద్‌కు వైసిపి న్యాయవిభాగం ఉత్తరాంధ్ర ప్రాంతీయ కన్వీనర్ జీఎం రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.కాళిదాసురెడ్డి, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బాజీ నాయుడు, పోక్సో కోర్టు విశాఖపట్నం జిల్లా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ, విశాఖ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవానంద్ తెలిపారు.

ఆధునిక హంగులతో తహశీల్దార్ కార్యాలయం

ప్రారంభించిన కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమకూర్చిన నిధులు, దాతలు అందించిన ఆర్థిక సహాయంతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్‌డిఓలు హుస్సేన్‌సాహెబ్, భాస్కర్‌రెడ్డి తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ ఆధునికీకరణ పనులు చేపడతామని స్థానిక అధికారులు తెలిపిన వెంటనే రూ.5 లక్షలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వ నిధులకు తోడుగా స్థానిక దాతలు కొంతమేర ఆర్థిక వనరులు సమకూర్చేందుకు ముందుకొచ్చారని, ఆయా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కార్యాలయ సిబ్బందితో పాటు ప్రజల సౌకర్యార్థం అదనపు వసతులు, హంగులను సమకూర్చినట్లు చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషితోనే అభివృద్ధి ఫలాలు సాధ్యమవుతాయని, ఇందుకు గతంలో ప్రారంభించుకున్న గాజువాక, ప్రస్తుత సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయాలే ఉదాహరణలని పేర్కొన్నారు. ఈ ఆధునిక కార్యాలయం నుంచి ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలందించాలని అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రానున్నది ఎన్నికల కాలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని, మంచి పనితీరు కనబరచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ ఆనంద్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ త్రినాధరావు ఇబ్రహీం, ఇతర రెవెన్యూ అధికారులు, దాతలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ప్రారంభంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్

బీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ బీసీ రోడ్డును తక్షణమే నిర్మించాలని స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన పెదగంట్యాడ జంక్షన్‌లో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ మాట్లాడుతూ, నిత్యం వేలాది మంది కార్మికులు ప్రయాణించే రోడ్డు ఏడాదిగా అధ్వానంగా ఉండటంతో కార్మికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జివిఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు గానీ, కార్పొరేటర్లకు గానీ స్పందన లేదన్నారు. యూనియన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, పెదగంట్యాడ నుంచి గాజువాక వెళ్లాలంటే హడలిపోతున్నారని తెలిపారు. గర్భిణులు ఆటోలో ప్రయాణం చేస్తే గోతుల్లో డెలివరీ అయ్యే ప్రమాదముందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే చొరవ చూపాలని, లేకుంటే ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, నమ్మి చంద్రరావు, శశిభూషణ్, వి.సోమేష్, ఆర్‌టి.రాజు, ఎ.శ్రీను, బి.గురప్ప, కణితి అప్పలరాజు, కొవిరి అప్పలరాజు, సురేష్, బి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మద్దతుదారులను ఓడించాలి

ప్రజాశక్తి -గాజువాక : బిజెపి మద్దతుదారులను ఓడించాలని సిపిఎం స్టీల్ డివిజన్ నాయకులు శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. జివిఎంసి 75వ వార్డు పరిధి మొల్లివానిపాలెంలో పెదగంట్యాడ సిఐటియు శాఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, వైసిపి, టిడిపి, జనసేన, మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నమ్మి రమణ, జి.శ్రీనివాసరావు, పెద్దగురప్ప, డి.వెంకట్రావు, ఎస్.శంకరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

భాస్కర్ విద్యా నికేతన్‌లో 3న సైన్స్ ఎగ్జిబిషన్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రకళ తదితరులు

ప్రజాశక్తి -గాజువాక : చట్టివానిపాలెం భాస్కర్ విద్యా నికేతన్ పాఠశాలలో ఈ నెల 3వ తేదీన సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, ఈ ఎగ్జిబిషన్‌లో పాఠశాల విద్యార్థుల నూతన ప్రాజెక్టులు, మాథ్స్ పజిల్స్, పురాతన స్టాంపులు, నాణేలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌ను గాజువాక ప్రాంతంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు విచ్చేసి తిలకించాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిప్సా సలహాదారు జగ్గారావు, కార్యదర్శి శ్రీనివాస్, మురళీసుందర్, మౌళి, నాయుడు, సత్యనారాయణ, కూర్మారావు పాల్గొన్నారు.

నూతన డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : గ్రామ రెవెన్యూ అధికారుల నూతన డైరీని సీతమ్మధార మండల కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈర్లె శ్రీరామ్మూర్తి, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు పోతిన వెంకట అప్పారావు, కార్యదర్శి దేవరాజు, భీమునిపట్నం విశాఖపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా డివిజన్ కార్యవర్గ సభ్యులు, సీతమ్మధార మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై దాడి దుర్మార్గం

ప్రజాశక్తి-పెందుర్తి : రాహుల్ గాంధీ కారుపై దాడి చేయడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి బిజెపి ప్రభుత్వం సరైన బందోబస్తు ఏర్పాటుచేయకపోవడం పశ్చిమ బెంగాల్‌లో ఆయనపై దాడి జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగలేదన్నారు. బిజెపి హయాంలో మహిళల నుంచి ప్రజా ప్రతినిధుల వరకు అందరిపై దాడులు జరగడం పట్ల ఆయన ఖండించారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.

పురుషోత్తపురంలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-వేపగుంట : పురుషోత్తపురం పిహెచ్‌సి వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరానికి వచ్చిన 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. 50 మందికి కంటి పరీక్షలు చేసినట్లు వైద్యులు రామేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వైద్యం అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అసిస్టెంట్ డిఎం అండ్ హెచ్‌ఒ పూర్ణేంద్రబాబు మాట్లాడుతూ, ఈ శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మి, ఎంపిహెచ్ఎస్ మున్ని, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

స్వరూప్‌కు నివాళి

ప్రజాశక్తి-వేపగుంట : ఖరగ్‌పూర్‌లో జరిగిన ప్రమాదంలో ఇటీవల మృతిచెందిన రైల్వే ఉద్యోగి యర్రా స్వరూప్‌కు 94వ వార్డు పరిధి కృష్ణానగర్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్న, ముమ్మన దేముడు, జనసేన నాయకులు కంచిపాటి విశ్వనాథనాయుడు, పిన్నింటి పార్వతి, జుత్తాడ శ్రీనివాస్, పి.జగన్మోహన్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జియ్యాని శ్రీధర్ తదితరులు

శిథిలమైన రోడ్డును బాగు చేయాలి

అచ్యుతాపురం జంక్షన్‌లో సంతకాలను సేకరిస్తున్న సిపిఎం నేతలు

▶▶ అచ్యుతాపురం, అనకాపల్లి రోడ్డు దుస్థితిపై సిపిఎం ఆందోళన

▶▶ మునగపాక, అచ్యుతాపురంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : శిథిలమై అధ్వానస్థితిలో ఉన్న అచ్యుతాపురం అనకాపల్లి రహదారికి తక్షణ మరమ్మతులు చేపట్టడంతోపాటు శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అచ్యుతాపురం జంక్షన్‌లో రహదారి సమస్యపై సంతకాల సేకరణను ప్రారంభించారు. సిపిఎం నాయకులు ప్లకార్డులు ప్రదర్శించి వెంటనే రోడ్డు మరమత్తు చేయాలని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వైపు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలుసాగిస్తుంటాయన్నారు. సెజ్, ఫార్మా కంపెనీలకు వెళ్లే భారీవాహనాల వల్ల ఈ రహదారి పూర్తిగా పాడై ఆయా కంపెనీల ఉద్యోగులతోపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధ్వానరోడ్డుతో ప్రజలు, వాహనదారుల అవస్థలపై పలుమార్లు అధికారులు, నేతల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ధర్నాలు, ఆందోళన చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేద న్నారు. ఇప్పటికైనా అచ్యుతాపురం, అనకాపల్లి ప్రధానమైన రహదారిని బాగు చేసి రహదారి కష్టాలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం డివిజన్ కన్వీనర్ ఆర్ రాము, సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, కాంగ్రేగుల రామ సదాశివరావు, శెరగడం కనుమ నాయుడు ,కె సోము నాయుడు, కె బాబురావు పాల్గొన్నారు.

మునగపాక: అనకాపల్లి- అచ్చుతాపురం రోడ్డును తక్షణం పునర్నిర్మించి, ప్రమాదాలను అరికట్టాలని కోరుతూ బుధవారం స్థానిక మెయిన్ రోడ్‌లో సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణకు అనూహ్యస్పందన లభించింది. రైతు మహిళలతోపాటు పలువురు బాధితులు మేము సైతం అంటూ సంతకాల సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, ఎస్ బ్రహ్మాజీ, కె సదాశివరావు మాట్లాడుతూ అచ్యుతాపురంలో సెజ్, ఫార్మాసిటీ కంపెనీలు ఇబ్బడిముబ్బడిగా వెలియడంతో రోజుకు వేలాది లారీలు, బస్సులుఇతర వాహనాలు తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమై నాశనమైందన్నారు. ఏళ్లు గడుస్తున్నా అధ్వానరోడ్డును బాగుచేసేందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా స్పందించాలని, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అచ్యుతాపురం, అనకాపల్లి రోడ్డును బాగుచేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగిరెడ్డి, పెంట కోట సత్యనారాయణ, కాంగ్రేగుల బాబురావు, అల్లారపు లోవేశ్వరరావు పాల్గొన్నారు. ఆందోళనకు సిపిఐ నాయకులు పెంట కోట సత్యనారాయణ, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, జనసేన నాయకులు కారుకొండ కాశి తదితరులు మద్దతు తెలిపారు.

సంతకాల సేకరణలో మేము సైతం అంటూ పాల్గొన్న మహిళా రైతులు

పోలీసు పెట్రోలింగ్ వాహనం వితరణ

ఎస్‌పికి వాహన తాళాలను అందజేస్తున్న లారస్ ప్రతినిధులు

ప్రజాశక్తి - పరవాడ: రాంకీ ఫార్మసిటీలోని లారస్ ల్యాబ్స్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అనకాపల్లి జిల్లా పోలీసులకు బొలెరో నియో పోలీసు పెట్రోలింగ్ వాహనాన్ని వితరణగా అందజేశారు. బుధవారం పరవాడ సబ్ డివిజన్ ఆఫీసు వద్ద జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణకు కంపెనీ ప్రతినిధులు ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్(హెచ్‌ఆర్) సిహెచ్.నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఎస్.శ్రీనివాసరావు బొలెరో నియో పెట్రోలింగ్ వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ వాహనంతో పారిశ్రామిక ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించడం, రోడ్డు భద్రత తదితర ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడతామనానరు. కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి కె.వి.సత్యనారాయణ, ఏ.అర్ డిఎస్పి పి.నాగేశ్వరరావు పరవాడ ఎస్.హెచ్.ఓ బాలసూర్యరావు, ఇన్స్పెక్టర్లు రామకష్ణారావు, వెంకట్రావు, సతీష్ పాల్గొన్నారు.

డైట్ విద్యార్థికి బంగారు పతకం

యశ్వంత్‌ను అభినందిస్తున్న రత్నాకర్, కాలేజీ ప్రతినిధులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల గోవాలో నిర్వహించిన యూత్ గేమ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వాలీబాల్ పోటీలలో స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ ఫస్టియర్ విద్యార్థి దాడి యశ్వంత్ నాయుడు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ టోర్నీలో 30 వాలీబాల్ టీమ్స్, 600మంది క్రీడాకారులు పాల్గొనగా, యశ్వంత్‌నాయుడు మంచి ప్రతిభతో స్వర్ణపతకం సాధించాడనికళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ కె.పార్వతి, అకడమిక్ కోఆర్డినేటర్ ఎ.కృష్ణనాగ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

టెన్నికాయిట్‌లో భానుకు రజతం

ప్రజాశక్తి -అచ్యుతాపురం: జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల టోర్నమెంట్లో అండర్-19 బాలికల విభాగంలో స్థానిక కస్తూరిబా గాంధీ కళాశాలలో విద్యార్థిని ఎం భాను టెన్నికాయిట్ పోటీల్లో వెండి పతకం సాధించింది. రజత పతకాన్ని సాధించిన భానును పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ ఉమాదేవి, పిఇటి బేబీ రాణి ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఎం.భాను

వివక్ష చూపితే కఠిన చర్యలు

ప్రజాశక్తి- సబ్బవరం: ఎస్‌సి, ఎస్‌టిలపై ఎవరైనా వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ బి. సత్యనారాయణ హెచ్చరించారు. ప్రతి నెలా 30న నిర్వహిస్తున్న పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని పాత సబ్బవరం ఎస్సీ కాలనీలో సర్పంచ్ దెడ్డము ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో డిటి వెంకట్, సర్పంచ్ డి. ప్రసాదరావు, ఆర్ఐ వీరయ్య ,ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు, కార్యదర్శి కె. మూర్తి బాబు, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ మునీషా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మళ్లీ నయవంచన

- అరకొర పోస్టులతో డిఎస్‌సి ప్రకటన

ప్రజాశక్తి- చోడవరం రూరల్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ, నిరుద్యోగులు, ప్రజలను మభ్యపెట్టి, మోసపుచ్చేందుకు వైసిపి ప్రభుత్వం మరోమారు సిద్ధమైందని ఉత్తరాంధ్ర నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు పుల్లేటి గణేష్ ఆరోపించారు. ఏటా జనవరిలో జాబ్ కేలెండర్, ఏటా డిఎస్‌సి నోటిఫికేషన్ అంటూ ఎన్నికల ముందు హామీనిచ్చిన సిఎం జగన్, ఐదేళ్లపాటు వీటిఊసెత్తకుండా, మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతున్న సమయంలో కేబినెట్ సమావేశంలో 6100 పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ జారీచేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. 2019 నుంచి 2023 వరకు డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా, రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6,100పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పడం మోసపుచ్చడమేనన్నారు. ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కాని డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడంపై మండిపడ్డారు. అరకొర పోస్టులతో నోటిఫికేషన్ ఇస్తామన్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని, 15వేల పోస్టులతో మెగా డిఎస్‌సి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వెలుగు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

ప్రజాశక్తి -అనకాపల్లి : డిఆర్‌డిఎ, వైకెపిలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని టిడిపి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మెశిబిరాన్ని సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తే, వారిని విధులు నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమనానరు. ఉద్యోగుల న్యాయ పోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న రత్నాకర్

కల్యాణమండపాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి- అనకాపల్లి : పట్టణంలోని గవరపాలెం బోయగూడెంలోని ముదిరాజ్ కల్యాణ మండపాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ కోరారు. తన సొంతనిధులతో కల్యాణ మండపానికి మరమ్మతులు చేపట్టి, అవసరమైన సౌకర్యాలను కల్పించి బుధవారం పున:ప్రారంభించి అందుబాటులోకి తెచ్చారు.. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఇటీవల బోయగూడెంలో పర్యటనలో శిథిల కల్యాణమండపం సమస్యను స్థానికులు తన దృష్టికి తేగా, ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో బాగుచేయించానన్నారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న రామాలయాన్నిమరో ఆరు నెలల్లోనే పునర్నిర్మిస్తానన్నారు ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానన్నారు. తన తండ్రి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందే తప్ప, తర్వాత ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. కొమ్ము పరమేశ్వరరావు, మైపాలి శ్రీనివాసరావు, మైపాలి నూకరాజు, తాడి రవిగణేష్, మొలుగు కూర్మారావు, అంగులూరి కౌశిక్, మైపాలి గోపీకష్ణ, జయవరపు సత్తిబాబు, దూలం త్రినాథ్, అంగులూరి కౌశిక్, జ్వాల వెంకటేష్, మొలుగు నాగార్జున, కాకర యుగంధర్, పొలిమేర మణి, ఎ.శంకరరావు పాల్గొన్నారు.

ఆర్ఎఆర్ఎస్‌లో వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఎఆర్ఎస్) వసతుల కొరతపై దృష్టి సారించినట్టు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ కోదండరామిరెడ్డి వెల్లడించారు. బుధవారం ఆర్ఎఆర్ఎస్‌ను వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశోధనలకు అవసరమైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఎఆర్ఎస్‌లో నిర్మితమవుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణాలు, ప్రీమియం ట్రైనింగ్ సెంటర్, అంతర్గత రోడ్లు, అతిధి గృహం వంటి వసతుల మెరుగుదలకు కృషి చేస్తామన్నారు. శాస్త్రవేత్తలు రైతుల అభ్యున్నతి కోసం పరిశోధనలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులను ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్తలు సత్కరించారు. కార్యక్రమంలో ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు చింత ఈశ్వరరావు, డాక్టర్ పి గురుమూర్తి, డి సాయి లక్ష్మి, ఎడిఆర్ డాక్టర్ పివికెజగన్నాథరావు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ కె వి రమణ మూర్తి, డాక్టర్ ఎం విశాలాక్షి, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోదండరామిరెడ్డి

బయ్యవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరం

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని బయ్యవరం సబ్ సెంటర్‌లో కశింకోట వైద్యాధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు ప్రజలకు ఆరోగ్యసూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ ఆదికారి పరమానందరావు, ఎంపిహెచ్ ఎస్ విజయలక్ష్మి, సుబానీ, ఎఎన్ఎం శివకుమారి , ఆశాలు విజయ్, నాగ, లక్ష్మి పాల్గొన్నారు.

4న 'ఓట్ ఫర్ ఒపిఎస్' ధర్నా

వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెఎసి నేతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : 'ఓట్ ఫర్ ఓపిఎస్' అనే నినాదంతో పాత పెన్షన్ సాధనకు ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్య పింఛన్ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల ఆదివారం విశాఖపట్నంలో జీవీఎంసీ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ సీపీఎస్‌ఈఏ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోటూరు స్వామి పిలుపునిచ్చారు. బుధవారం అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా తాను చేసిన సుదీర్ఘ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చి, దాన్ని అమలు చేయకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యం కాని జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడంద్వారా రాష్ట్రంలో మూడు లక్షల 80 వేల ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించారన్నారు. దీని నిరసిస్తూ చేపట్టే ధర్నాలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు బుడుమూరు శ్రీనివాసరావు ఎపిటిఎఫ్ అచ్చుతాపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పట్నాల నాగేశ్వరరావు ఎం ఎన్ మూర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క అప్పలనాయుడు శాస్త్రి కుందల చిరంజీవి, పార్వతి పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

రిటైరైన పోలీసులను సత్కరిస్తున్న ఎస్‌పి, తదితరులు

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రిటైరైన ఎస్ఐ బి ఆదినారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పీవీ రమణమూర్తిలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకష్ణ దుశ్శాలువతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.
కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, రామకష్ణారావు, సతీష్, వెంకట్రావు, ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఓటర్లను చైతన్యపరచాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : రానున్న ఎన్నికలకు ఓటర్లను చైతన్య పరచాలని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు బుధవారం అచ్చుతాపురంలో మండల స్థాయి జనసేనకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు.

ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను ఓటర్లకు తెలియజెప్పి, రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ఇప్పటి నుంచి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీ రామదాసు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శులు మోటూరు శ్రీ వేణి, రేఖ అప్పలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొక్కెర గడ్డ పవన్ విజయ్, పప్పల రమణ, మెరుగు ప్రవీణ్ కుమార్, చొడపల్లి అప్పారావు, చోడపల్లి నాయుడు పాల్గొన్నారు .

రిటైర్డ్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, ఇతర సౌకర్యాలను వెంటనే చెల్లించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ అన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులు చెల్లింపులోనూ ప్రభుత్వం అలసత్వాన్ని నిరసిస్తూ, తమ సమస్యలను పరిష్కరించాలని బుధవారం డిఇఒ వెంకటలక్ష్మమ్మకు మెమొరాండం సమర్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు విడతలవారీగా అన్ని చెల్లింపులు చేస్తామని వైసిపి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులుఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. సకాలంలో పెన్షన్ రావడం లేదని,దాచుకున్న గ్రాట్యూటీ జిపిఎఫ్, ఇతర ప్రయోజనాలు అందడం లేదన్నారు. రిటైర్డు టీచర్లకు దాదాపు రూ. 31,800 కోట్లు బకాయి ఉందని, 11

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న విశ్రాంత టీచర్లు

నెలల నుంచి సిపిఎస్, ఐదు నెలలుగా ఉద్యోగుల జీతాల నుంచి కట్‌చేసిన జిపిఎఫ్‌లను జమ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సత్యనారాయణ, బుద్ధ కాశీ, కాండ్రేగుల ఉమాశంకర్, దొడ్డి రమేష్ ఉన్నారు.

ల్యాండ్ పూలింగ్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

గోడు వెల్లబుచ్చుకుంటున్న ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు

ప్రజాశక్తి- సబ్బవరం: పైడివాడ అగ్రహారం ల్యాండ్ పూలింగ్ నిర్వాసితులకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేసారు. బుధవారం వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కింద వుడా లేఅవుట్‌వేసి, అభివృద్ధి చేసి రీకానిస్ట్యూట్ (ఆర్‌సి) ప్లాట్లను ఇస్తామని,లంకెలపాలెం, అసకపల్లి ఆర్‌అండ్‌బి రోడ్డులో సర్వే నెంబరు 102 తుమ్మల చెరువు గట్టు ఆనుకొని 60 అడుగుల రోడ్డు వెంటనే నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి , వాటిని అమలు చేయకుండా రైతులను మోసగిస్తున్నారని ఆరోపించారు.

పైడివాడ అగ్రహారం గ్రామంలో పూర్వీకుల నుండి ఉన్న శ్మశాన వాటిక మధ్యలోనుంచి 40 అడుగులు రోడ్డును వుడా మ్యాపులో చూపించడంతో, రోడ్డు నిర్మాణం కోసం జెసిబిలతో శ్మశానవాటికను ధ్వంసం చేశారన్నారు. దీనపై పరిశీలన జరిపి, శ్మశానవాటికకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. బుధవారం తహశీల్దార్ ఆదేశాలతో మండల సర్వేయర్ కర్రి శ్రీనివాస్, విఆర్ఒ అనంత వచ్చి, ల్యాండ్ పూలింగ్ నిర్వాసిత రైతులను కలిసి రోడ్డును పరిశీలించారన్నారు. అప్పట్లో ల్యాండ్ పూలింగ్ నిర్వాసితుల ఇంటి నిర్మాణాలకు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను విఎంఆర్‌డిఎ, జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

మొక్కుబడిగా పరవాడ మండల సమావేశం

ప్రజాశక్తి - పరవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. సమావేశం లో వ్యవసాయం, విద్య, ఆరోగ్య, నీటిపారుదల, గహ నిర్మాణ, తదితర శాఖలపై సంబంధిత మండల అధికారుల నివేదికలు సమర్పించగా,వాటిపై ఎంపిపి సమీక్షించారు. పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు కొన్ని సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. శాఖల వారిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులక ఎంపిపి ఆదేశించడం ద్వారా మండల సభ మొక్కుబడిగా అయిందనిపించారు. కార్యక్రమంలో పరవాడ జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటపద్మలక్ష్మి

బూస అప్పలరాజు, ఎంపిడిఒ హేమ సుందరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతులకు దుప్పట్లు

దుప్పట్లు పంపిణీచేస్తున్న రమణారావు

ప్రజాశక్తి- కశింకోట :మండలంలో తాళ్లపాలెం పాల ఉత్పత్తి దారుల సంస్థ సభ్యులు 149 మందికి విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు బుధవార దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్రి నూకరాజు అనే పాడిరైతు కుటుంబానికి డెయిరీ ద్వారా బీమా పరిహారం రూ.లక్షను అందజేశారు. కార్యక్రమంలో పాల సంస్థ అధ్యక్షులు గుమ్మడి నారాయణరావు , యూనిట్ మేనేజర్ శ్రీను, సూపర్‌వైజర్ కాయల సత్యనారాయణ, కర్రి గోవింద, చిన్ని బాబురావు కర్రి లోవరాజు, సంస్థ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

వైభవంగా తీర్థాలు

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయతీ శివారు పెదయాతపాలెంలో అభయాంజనేయ స్వామి తీర్థాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా ఆలయాన్ని పుష్పాలు, విద్యుత్ దీపాలలో అలంకరించారు.ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు స్వామిని వైస్ ఎంపిపి ఝాన్సీ లక్ష్మీరాణి, రాము దంపతులు దర్శించుకున్నారు. పెదయాతపాలెం చిడతలు, ఒడి సామి గరిడీలు, చిటికెల భజనలు, తీన్మార్ డాన్స్‌లు, భారీ బాణసంచా మోతలతో పాటు మహిళలకు కుర్చీల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శరగడం అప్పలనాయుడు, కాళ్ల చంద్రావు, బొడ్డేటి కాశి సూరిఅప్పారావు, లింగాల తిరుగుడు దేవస్థానం డైరెక్టర్ కాళ్ల నర్సమ్మ, పాలసొసైటీ మాజీ అధ్యక్షులు సరగడం కోటేశ్వరరావు, రాపెట్టి తేజ, కాళ్ల శ్రీనివాసరావు, ఆడారి వెంకీ, శరగడం శివ ,కొణతాల హనుమంతు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలో ఏఎస్ పేట గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీర్థాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్న సమారాధనను అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ ప్రారంభించారు.

2,3 తేదీల్లో యుటిఎఫ్ రిలే దీక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి : ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం, సిపిఎస్, జిపిఎస్ విధానం రద్దు, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 2,3 తేదీల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన డిఎ, పిఆర్‌సి, పీఎఫ్, ఏపీజిఎల్ఐ, ఎస్ఎల్ ఆర్థిక బకాయిలు చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదన్నారు. ఇచ్చిన హామీ మేరకు పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. యుటిఎఫ్ దీక్షల్లో పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పలువురు ఎస్ఐ, సిఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -మునగపాక: మునగపాక ఎస్ఐగా పి.ప్రసాదరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎస్ రాయవరం నుంచి ప్రసాదరావు బదిలీపై మునగపాక వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన మహమ్మద్ అలీ షరీఫ్ అనకాపల్లి టౌన్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలిసింగ్‌తో ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మెరుగైన సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాదరావును పలువురు అభినందిచారు.

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మూడో పట్టణ శాంతి భద్రతల సిఐగా పార్థసారథి బుధవారం ఉదయం ప్రస్తుత సిఐ కోరాడ రామారావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్‌కి చెందిన పార్థసారథి ఎస్ఐగా విశాఖపట్నం కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో పనిచేశారు. ఆ తరువాత సిఐగా సిఐడి, సిసిఎస్, ట్రాఫిక్ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ సిబ్బందితో కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

ఆరిలోవ : ఆరిలోవ శాంతి భద్రతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గంగుల గోవిందరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆరిలోవ సిఐగా పనిచేసిన సోమశేఖర్ శ్రీకాకుళం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోకి విఆర్‌లో ఉన్న గోవిందరావును నియమించారు. సిఐ గోవిందరావుకు ఆరిలోవ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

యస్.రాయవరం:మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎ.విభీషణరావు బుధవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకు శు భాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ప్రసాదరావు మునగపాక స్టేషనకు బదిలీపై వెళ్ళారు.

ప్రశాంత్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి- చోడవరం: స్థానిక జూనియర్ కాలేజీ వద్ద అనుమానాస్పదంగా మృతి చెందిన బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామానికి చెందిన పత్తి ప్రశాంత్ మృతిపై సమగ్ర విచారణ జరిపి, దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ వడ్డాది యువకులు, మృతుని కుటుంబీకులు చోడవరంలో ఆందోళన చేపట్టారు. ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. ప్రశాంత్ మృతి చెంది 20 రోజులు గడుస్తున్నా అనుమానితులపై కేసు నమోదు చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనకాపల్లి డిఎస్‌పి వి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రశాంత్ మృతి కేసులో ప్రాథమిక దర్యాప్తు చేశామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దాని ఆధారంగా తదుపరి విచారణ చేపడతామన్నారు. హత్య జరిగినట్లయితే, నిందితులెవ్వరినీ వదలబోమని స్పష్టం చేశారు. స్థానిక సిఐ బి శ్రీనివాసరావు ఉన్నారు. ఆందోళనలో వడ్డాదికి చెందిన సిరిగిరిశెట్టి చిన్న వెంకయ్యదొర, వైసిపి నాయకులు దొండ నారాయణమూర్తి, టిడిపి యూత్ లీడర్ సిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు . బుధవారం సెజ్ పునరావాస కాలనీలో తీర్థం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు . క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్లో చీమలపల్లి జట్టు ప్రథమ స్థానం సాధించింది. కార్యక్రమంలో రాజన్న విజయ్, పిన్నమరాజు రవీంద్ర, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-సచివాలయాలు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, గణేష్

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-మాకవరపాలెం:గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మండలంలోని కోడూరు, వెంకటాపురం, పాపయ్యపాలెం, పైడిపాలలో సచివాలయ, రైతు భరోసా, వెల్‌నెస్ సెంటర్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అన్ని సేవలు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాజారావు, పార్టీ అధ్యక్షుడు వాసు పాల్గొన్నారు.

చోడవరం : ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే మండలంలో బుధవారం పలు గ్రామాల్లో నూతన భవనాలను ప్రారంభించారు. మండలంలోని లక్కవరం, సింహాద్రిపురం గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన పిహెచ్‌సిలను, భోగాపురం సచివాలయ భవనాన్ని ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులతో కూడిన భవన సముదాయాలు నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటుచేశామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవక సత్యారావు, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, ఎంపిడిఒ శ్యామసుందర్ సర్పంచులు శ్రీనివాసరాజు, సీరంరెడ్డి వెంకటరమణ, వైస్ ఎంపిపి బుద్ధ గంగరాజు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని పెద్దమదిన, మల్లం తదితర గ్రామంలో సచివాలయం,హెల్త్ సెంటర్, జనజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయిలు, ఇతర అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. జడ్పిటిసి దొండ రాంబాబు ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి , విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల నాయకులు కొల్లిమల్ల అచ్చం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు,పలువురు సర్పంచ్లు ఎంపిటిసిలు, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట మండలంలో ప్రారంభిస్తున్న ధర్మశ్రీ

రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

వ్యవసాయ ప్రయోగశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-మాడుగుల:మాడుగులలో సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలను జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, . ఇంతవరకు ఎన్ని నమూనాలను ప్రయోగా త్మకంగా పరిశీలించారో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 311 నమూనాలను సేకరించి 233 నమూనాలను ప్రయోగాల ద్వారా పరిశీలించామని ప్రయోగశాల వ్యవసాయ అధికారి హేమ తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు బి.జగన్నాథం, నాగరాజులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి

-పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

బుచ్చయ్యపేట మండలంలో చేపడుతున్న ప్రచారం

ప్రజాశక్తి- కోటవురట్ల:రాష్ట్ర భవిష్యత్తు బాగు పడాలంటే టిడిపి ప్రభుత్వం తప్పనిసరిగా రావాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. రాజుపేట గ్రామంలో పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి గెలుపు అవశ్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీనాయుడు, రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు జనార్ధన్, రాజుపేట సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ ప్రకాష్, బికేపల్లి సర్పంచ్ లింగన్న నాయుడు పాల్గొన్నారు.

గ్యారంటీ నమోదు

బుచ్చయ్యపేట:మండలంలో తురకలపూడి కొండపాలెం పెద్ద మదిన, ఆర్.భీమవరం ఎల్బీ పురం, బంగారు మెట్ట తదితర గ్రామాల్లో బుధవారం బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో టిడిపి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు, యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు కోరుకొండ రవికుమార్, గోకివాడ సాయం శేషు, గోకివాడ కోటేశ్వరరావు, వెయ్యపు అప్పారావు, మచ్చకర్ల తాతీలు, శిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, గొన్నబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోనే బడుగు బలహీన వర్గాల ప్రగతి

అనకాపల్లి : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ప్రగతి టిడిపితోనే సాధ్యమని అనకాపల్లి పార్లమెంటరీ కార్యదర్శి మళ్ళ గణేష్‌అన్నారు. బుధవారం 81వ వార్డు చదరం నూకయ్య వీధి, గారి వీధి సంతోషిమాత గుడి రోడ్డు ఏరియాలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మినీ మేనిఫెస్టో పథకాలపై ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ మేరకు ప్రజలకు గ్యారెంటీనిస్తూ బాబు ష్యూరిటీ రిజిస్ట్రేషన్లు చేపట్టారు కార్యక్రమంలో పీలా రమణారావు, మళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:నాతవరం మండలం శృంగవరం గ్రామంకు చెందిన సుర్ల శ్రీను ఆధ్వర్యంలో 40 వైసిపి కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ పాల్గొన్నారు.

నర్సీపట్నంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న అయ్యన్న

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కుమార్

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మాడుగుల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల5న కే.కోటపాడు రానున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. బుధవారం మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ, కె.కోటపాడు మండలం చంద్రయ్యపాలెం వద్ద 'రా కదలిరా' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దెపల్లి జగ్గారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, నగర అధ్యక్షులు రంజిత్ వర్మ, లెక్కల కాశి బాబు, జనసేన నాయకుడు రొబ్బ మహేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనిత

కల్లుగీత కార్మికులకు అండగా ఉంటాం : టిడిపి

ప్రజాశక్తి -నక్కపల్లి:టిడిపి అధికారంలోకి రాగానే కల్లుగీత కార్మికులకు అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లిలో తన నివాసం వద్ద నియోజకవర్గంలో కల్లుగీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఒక మంచి స్థలాన్ని గుర్తించి 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దశలవారిగా ప్రతి పంచాయతీలోనూ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో నాటు సారా నిర్మూలిస్తామన్నారు. 45 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులకు పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .

విద్యార్థులతో ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మండలంలోని వేముల పూడి ఏపి మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థులు డిసెంబరులో జరిగిన ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12వేలు చొప్పున స్కాలర్ షిప్ వస్తుం దన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

నిర్వాసితుల సమస్యలపై ఆందోళన

ప్రజాశక్తి-నక్కపల్లి:నిర్వాసితుల సమస్యలను పరిష్కరించ కుండా కంపెనీ ఏర్పాటుకు సీఎం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండలం కార్యదర్శి ఎం.రాజేష్ కోరారు. కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు.మండలంలోని వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ఫిబ్రవరి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతి నుండి వర్చ్యువల్ గా శంఖుస్థాపన చేస్తారని, దానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు చందనాడ రెవెన్యూ పరిధిలోని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని ,దీనిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు, వీటిపై ఆధారపడి జీవిస్తున్న కూలీలు, వృత్తిదారులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలన్నారు. చెట్లకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయకుండా కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన ఎలా చేస్తారని ప్రశ్నించారు.కాకినాడ సెజ్‌లో అక్కడ ప్రజలు తిరస్కరించిన బల్క్ డ్రగ్స్ యూనిట్లను నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడం సమంజసం కాదని, వెంటనే ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో హెటిరో కంపెనీ విడుదల చేస్తున్న రసాయనాలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మత్స్యకారులు ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డారని తెలిపారు. నక్కపల్లి ప్రాంతంలో ప్రజలకు హానికరం చేయని పరిశ్రమలను నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మహేష్, ఎం.శ్రీరాములు, ఎం.బాపూజీ, ఎం.వీర్రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో ఈనెల 25న సెప్టిక్ ట్యాంక్‌లో సిమెంట్ తూరలు పెడుతున్న సమయంలో మృతి చెందిన రంగాల్ జగదీష్ కుటుంబాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు .మృతుని భార్య నూకేశ్వరిని పరామర్శించి ఓదార్చారు. పదివేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల గుర్తింపులో డాగ్ స్క్వాడ్ కీలకం

-త్వరలో గొలుగొండ పోలీస్‌స్టేషన్ ప్రారంభం- ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక ఏఎస్పి కార్యాలయంలో కెన్నిస్ కెనాల్ (డాగ్స్ స్క్వాడ్)ను బుధవారం జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరాల నివారణకు పోలీస్ డాగ్స్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గంజాయి రవాణా నివారణకు డాగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ అయిన డాగ్ స్క్వాడ్ శాశ్వతంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు (అడ్మినిస్ట్రేషన్) విజయ భాస్కర్, నర్సీపట్నం ఏ.ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా, క్రైమ్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణరావు, నర్సీపట్నం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన గొలుగొండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. జిల్లాలో పలు చోట్ల నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, గొలుగొండ స్టేషన్ ఒక్కటే నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా, రూరల్ సిఐ హరి, రూరల్ ఎస్సై గోవిందరాజు, కేడిపేట ఎస్సై ఉపేంద్ర, స్థానిక ఎస్సై బి.కృష్ణారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నంలో డాగ్ స్క్వాడ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నేతలు

రహదారి నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలో గిరిజన గ్రామాలకు శంకుస్థాపనతోనే రహదారి నిర్మాణాలు నిలిచి పోయాయని, తక్షణమే పూర్తి చేయాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మండలంలో ఆవురవాడ పంచాయతీలో కొండవీది, గొర్రిగెడ్డ గ్రామాల్లో బుధవారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇ,నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని డిమాండ్ చేసారు. గ్రామాల్లో గిరిజన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. వీరనారాయణం నుండి కొండవీటి మీదుగా పెద్ద గొర్రిగెడ్డ వరకు తారు రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసి వదిలేసారన్నారు. ఈ గిరిజన గ్రామాలకు రోడ్డు నిర్మాణం కోసం చందాలు వేసుకుని తాటి దుంగలతో బ్రిడ్జి నిర్మించుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి చేపట్టిన శంకుస్థాపనకు విలువ లేకపోతే ఎలా అని గ్రామస్తులు ప్రశ్నించారు.రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం వెంటనే చెపట్టి ఉప ముఖ్యమంత్రి హామి నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సోంబాబు, సోలం సూర్యనారాయణ, ఈశ్వరరావు, లక్ష్మయ్య, నూకరాజు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

నగదు మాయంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-యస్.రాయవరం:తన అకౌంట్‌లో ఉన్న నగదును నలుగురు వాలంటీర్లు అపహరించారని మండలంలోని జేవిపాలెంగ్రామానికి చెందిన బాధిత వృద్ధురాలు ఎద్దు లక్ష్మి పేర్కొంది. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో బుధవారం మాట్లాడుతూ,ఈ నెల 21న గ్రామానికి, వేమగిరికి చెందిన నలుగురు వాలంటీర్లు తన ఇంటికి వచ్చి కాపు నేస్తం, కులగణన చేస్తున్నామని చెప్పి తనతో వేలి ముద్ర వేయించుకున్నారన్నారు. హౌసింగ్‌కు సబంధించిన తన అకౌంట్‌లో పడిన పది వేలు మాయమైనట్లు తెలిపింది. వాలంటుర్లే తన అకౌంటులో పది వేలు డ్రా చేసినట్లు గుర్తించానన్నారు. ఈ విషయమై స్థానిక యంపిడివో, ఎస్ఐ, సిఐకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

మాట్లాడుతున్న బాధితురాలు

ఎంపిడిఒగా భానోజీరావు

ప్రజాశక్తి-రావికమతం:రావికమతం మండల ఎంపీడీవోగా భానోజీరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఎంపీడీవోగా పని చేసిన వెంకన్న బాబు బదిలీపై శ్రీకాకుళం జిల్లాకు వెళ్లడంతో ఆయన స్థానంలో బానోజీ రావు బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు తమకు సహకరించాలన్నారు.

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. బుధవారం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు విశాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో జాతీయ రహదారిపై నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాధ బాధితులను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మెరుగైన వైద్యం అందించడానికి సౌకర్యాలు లేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో, అనకాపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలకు రిఫర్ చేస్తున్నారని, ఇలా చేయడంతో క్షతగాత్రులు మార్గ మధ్యలో మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఇప్పటికే పాయకరావుపేట, తాండవ బ్రిడ్జి దగ్గర నుండి ఎలమంచిలి బైపాస్ వరకు యాక్సిడెంట్స్ జోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నక్కపల్లి ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో వైద్యం అందే విధంగా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ల విభజన సందర్భంలో ముఖ్యమంత్రి జిల్లా కో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, ఆ హామీ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్‌బాబు, బి.రాము, జీ.రమణ, ఎం.బాపూజీ, ఎ.అప్పలరాజు, బి.రమేష్, ఎం.శ్రీనివాస్, సింహాద్రి పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ

ప్రజాశక్తి -కొత్తకోట: ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ సూచించారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పర్యవేక్షణలో భాగంగా బుధవారం కొత్తకోట జెడ్ పి హైస్కూల్, పి.పొన్నవోలు ప్రాథమిక పాఠశాలలను ఆమె సందర్శించారు. ఆయా పాఠశాలల్లో పోలింగ్ బూత్‌లలో మౌలిక వసతులు, ర్యాంపు సౌకర్యంపై పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. నోటుబుక్స్ పరిశీలించి పలు ప్రశ్నలు వేశారు. ఈ ఏడాది పరీక్షలలో కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఆణిముత్యాలు పధకానికి ఎంపిక కావాలన్నారు. పరీక్షలు సమిపిస్తున్నందున భయ పడకుండా చదవాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థుల విద్యా స్థాయిపై స్థానిక హెచ్‌ఎం నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. 22మంది విద్యార్థులు వెనుకబడి వున్నారని హెచ్‌ఎం చెప్పగా వీరికి ప్రతిరోజు ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్‌ఎంను ఆదేశించారు. రక్తహీనత లోపించిన వారికి ప్రతి రోజు ఐరన్ మాత్రలు వేస్తున్నదీ, లేనిదీ విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.

విద్యార్థినిని ప్రశ్నలు అడుగుతున్న డిఇఒ వెంకటలక్ష్మమ్మ

అంకిత భావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు

నక్కపల్లి :అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ అన్నారు. మండలంలోని బంగారమ్మపేట మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నల్లల చలపతిరావు బుధవారం ఉద్యోగ విరమణతో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ,డిప్యూటీ డిఇఓ అప్పారావు ,ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు హాజరయ్యారు.చలపతిరావు సేవలను కొనియాడారు. అనంతరం చలపతిరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, పిఆర్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపీనాథ్, పెద్దినాయుడు, ఎంఈఓ నరేష్, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పి ఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు డివి సన్యాసిరావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాయి రమేష్, హెచ్‌ఎం వేమగిరి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ముందుగా సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగేళ్లుగా డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేశారన్నారు. వైయస్సార్ ఆసరాలో భాగంగా 56వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.160కోట్లు నియోజకవర్గంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి పథకాలు అందజేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, మెప్మా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మహిళలు పాల్గొన్నారు.


చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

సాంకేతిక సమస్యలతో.. నిలిచిన రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-కోటవురట్ల: గడచిన రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సాంకేతిక సమస్యలతో నిలిచి పోవడంతో కొనుగోలు, విక్రయదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో రిజిస్టర్ కార్యాలయం వద్దకు నాతవరం, కోటవురట్ల, మాకవరపాలెం మండలాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. సర్వర్లు మొరాయించి సక్రమంగా పని చేయక రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. యధావిధిగా గురువారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

బోసిపోయిన రిజిస్ట్రేషన్ కార్యాలయం